# పథకాలు

## స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ ప్రోగ్రామ్

కేంద్ర హోం మంత్రిత్వశాఖ స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.

**వివరాలు:**

- ❖ పాఠశాల విద్యార్థుల ద్వారా సమాజానికి పోలీసులకు మధ్య వారధిని నిర్మించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
- ❖ 8, 9 తరగతి విద్యార్థులపై దృష్టిపెడుతూ వారిపై అదనంగా పనిభారాన్ని మోపకుండానే ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తారు.
- ❖ ఈ కార్యక్రమంలో రెండు ప్రధానాంశాలుంటాయి.
  (1) నేరాల నియంత్రణ
  (2) విలువలు – నైతికత
- ❖ ఈ కార్యక్రమాన్ని తొలుత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తారు.

**అమలు:**

- ❖ డిజిపి, ప్రిన్సిపల్ సెక్రటరీ (విద్య) సభ్యులుగా హోం డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన గల రాష్ట్ర స్థాయి కమిటీ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.
- ❖ ఈ తరహాలోనే పాఠశాలల జిల్లా ఇన్‌స్పెక్షన్ అధికారి, సూపరిండెంట్ ఆఫ్ పోలీసు సభ్యులుగా జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షతన గల జిల్లాస్థాయి కమిటీ ఉంటుంది.

**Key Words -** Student Police Cadet Programme in Telugu

# నివేదికలు

## ప్రపంచ బానిసత్వ సూచీ 2018

ప్రపంచ బానిసత్వ సూచీ 2018 విడుదలైంది. దీనిని ఆస్ట్రేలియా కేంద్రంగా గల మానవ హక్కులు సంస్థ 'వాక్ ఫ్రీ ఫౌండేషన్' ప్రచురించింది.

- ❖ ఆధునిక బానిసత్వ ధోరణిని కలుపుకొని 48 దేశాలలో చేపట్టిన 54 సర్వేల నుండి ఈ సమాచారాన్ని రూపొందించారు.

**ఆధునిక బానిసత్వం:**

- ❖ బలవంత చాకిరి, రుణ బానిసత్వం, బలవంతపు వివాహాలు, బానిసత్వం, మానవ అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఆధునిక బానిసత్వంగా చెప్పుకోవచ్చు.

**వివిధ దేశాల స్థితిగతులు:**

- ❖ ఉత్తర కొరియా అత్యధికమంది బానిసలతో (1000 మందికి 104.6) అగ్రస్థానంలో నిలువగా అత్యంత తక్కువ బానిసలతో (1000కి 0.3)లు గల దేశంగా జపాన్ నిలిచింది.
- ❖ ప్రపంచవ్యాప్తంగా ఆధునిక బానిసత్వంలో మూడొంతులు (71శాతం) మంది మహిళలు బాలికలే ఉన్నారు. ఆధునిక బానిసత్వం అన్ని రూపాల్లో పురుష బాధితుల కన్నా మహిళా బాధితులే ఎక్కువగా ఉన్నారు.
- ❖ అత్యధిక ఆధునిక బానిసలు కలిగిన 10 దేశాల్లో భారత్, చైనా, పాకిస్తాన్, ఉత్తర కొరియా, నైజీరియా, ఇరాన్, ఇండోనేషియా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, రష్యా, ఫిలిప్పైన్స్ ఉన్నాయి.
- ❖ ఈ పది దేశాల మొత్తం ఆధునిక బానిసలతో 60 శాతం వాటా కలిగి ఉన్నాయి.

**భారతదేశ స్థానం:**

- ❖ 167 దేశాలలో భారత్ 53వ స్థానంలో నిలిచింది. సంఖ్యాపరంగా ఈ జాబితాలో పై స్థానంలో ఉంది.
- ❖ 2016లో పేర్కొన్న ఏ రోజు అయినా భారతదేశంలో 8 మిలియన్ల మంది ఆధునిక బానిసత్వంతో మగ్గుతున్నట్లు నివేదిక తెలిపింది.

**భారతదేశ ఆందోళన:**

- ❖ ఈ జాబితా రూపకల్పనలో చేపట్టిన పరిశోధన కొన్ని దేశాల్లో కొంతమంది వ్యక్తుల ద్వారానే చేపట్టడం; ఆధునిక బానిసత్వం అనే దానికి నిర్దిష్టమైన నిర్వచనం లేకపోవడంతో ఈ సూచీని జాబితాను భారత్ తోసిపుచ్చింది.

**Key Words-** Global Slavery Index 2018-India position - in Telugu

# సదస్సులు

## ఢిల్లీ డైలాగ్

10వ ఢిల్లీ డైలాగ్ (డిడి ఎక్స్) న్యూ ఢిల్లీలో జరిగింది. ఇది 2018 జనవరిలో న్యూ ఢిల్లీలో జరిగిన ఏసియన్ – ఇండియా స్మారక సదస్సు తర్వాత జరుగుతున్న అతిపెద్ద కార్యక్రమం.

**థీమ్:** స్ట్రెంథనింగ్ ఇండియా – ఏషియన్ మారిటైమ్ కోపరేషన్.

**ఢిల్లీ డైలాగ్ వివరాలు:**

- ❖ భారతదేశం – ఏసియన్ మధ్య రాజకీయ, భద్రతాపరమైన, ఆర్థిక సామాజిక సాంస్కృతిక సంబంధాలను చర్చించేందుకు ఏర్పాటు చేసిన వార్షిక ట్రాక్ 1.5 కార్యక్రమం.
- ❖ 2009 నుండి దీనిని ఏడాదికొకసారి నిర్వహిస్తున్నారు.
- ❖ భారత్ – ఏషియన్ సంబంధాలను సమీక్షించేలా ఇరు పక్షాలకు సంబంధించిన రాజకీయ నాయకులు, విధాన రూపకర్తలు, సీనియర్ అధికారులు, దౌత్యవేత్తలు, మేధావులు, విద్యావేత్తలు దీనిలో పాల్గొంటారు.

**ఏసియన్ (ఎఎస్ఈఎఎన్):**

- ❖ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏసియన్ నేషన్స్
- ❖ 1967 ఆగస్టు 8న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఎఎస్ఇఎఎన్ ను ఏర్పాటు చేశారు.
- ❖ వ్యవస్థాపక దేశాల మంత్రులు ఎఎస్ఇఎఎన్ డిక్లరేషన్ (బ్యాంకాక్ డిక్లరేషన్) పై సంతకం చేయడంతో ఇది ఏర్పాటైంది.
- ❖ వ్యవస్థాపక దేశాలు – ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ సింగపూర్, థాయ్‌లాండ్.
- ❖ 1984లో బ్రూనై దారుస్సలామ్, 1995లో వియత్నాం, 1997లో లావో పిడిఆర్, మయన్మార్, 1999లో కంబోడియా దేశాలు

ఎఎస్ఇఎఎన్ సభ్య దేశాలుగా చేరాయి.

**Keywords:** 10th Delhi Dialogue - India ASEAN - in Telugu

# శాస్త్ర - సాంకేతికాలు

## ఆర్కిటిక్‌లో భారత పరిశోధన

అంటార్కిటిక్ తన తొలి మిషన్‌ను ప్రారంభించిన మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రభుత్వం మరో ధృవంపై దృష్టి సారించింది. వాతావరణ మార్పుల వలన ఎదురౌతున్న సవాళ్ళు అవకాశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది.

**తీసుకుంటున్న చర్యలు:**

❖ 1998 నుండి భారతదేశ అన్వేషణకు దోహదపడుతున్న నేషనల్ సెంటర్ ఫర్ అంటార్కిటిక్ అండ్ ఓసియన్ రీసర్చ్ (ఎన్‌సిఎఒఆర్) పేరును నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓసియన్ రీసర్చ్‌గా మార్చారు.

❖ అర్కిటిక్ ప్రాంతంలో కీలకంగా ఉన్న కెనడా, రష్యా దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది.

❖ ప్రస్తుతం భారతదేశం నార్వే దగ్గరలో ఒక ఆర్కిటిక్ అబ్జర్వేషన్ కేంద్రాన్ని కలిగి ఉంది.

– 2015లో నార్వే ఉత్తర ధృవం మధ్య కాంగ్స్ జోర్డాన్ వద్ద ఇండార్క్ అని పిలిచే భూగర్భ అబ్జర్వేటరీని ఏర్పాటు చేసింది.

**Key words-** India to establish new observation system in Arctic pole - in Telugu

# సామాజికాంశాలు

## డినోటిఫైడ్, పాక్షిక సంచార, సంచార గిరిజనులకు ప్రత్యేక కమిషన్

డినోటిఫైడ్ (డిఎన్‌టి) సెమినోమాడిక్ (ఎస్ఎన్ఐ–పాక్షిక సంచార) నొమాడిక్ ట్రైబ్స్ (ఎన్‌టి – సంచార తెగలు) కోసం శాశ్వత కమీషన్ ఏర్పాటు చేయడానికి సామాజిక న్యాయం – సాధికారత మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్యానెల్ ప్రతిపాదనకు నీతి అయోగ్ మద్దతునిచ్చింది.

**ఇదాతే కమిషన్:**

❖ డిఎన్‌టి, ఎస్ఎన్‌టి, ఎన్‌టి, సామాజిక వర్గాలపై ఏర్పాటైన భికూ రాంజీ ఇదాతే కమీషన్ తన నివేదికలో షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు, వెనుకబడిన తరగతులకు కమిషన్లు ఉన్నట్లే ఈ కమ్యూనిటీలకు ఒక శాశ్వత కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది.

**నిర్మాణం:**

❖ 2018 జనవరిలో సామాజిక న్యాయ మంత్రిత్వశాఖకు సమర్పించిన తన నివేదికలో ఈ కమీషన్‌కు ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు చైర్‌పర్సన్‌గా ఉండాలని; కేంద్ర ప్రభుత్వ సీనియర్ బ్యూరోక్రాట్; ఆంత్రోపాలజిస్టు, సామాజిక వేత్త సభ్యులుగా ఉండాలని సూచించింది.

❖ షెడ్యూల్డ్ తరగతుల, షెడ్యూల్డ్ ట్రైబ్స్ తర్వాత ప్రత్యేక మూడో షెడ్యూల్ కింద ఈ సామాజిక వర్గాలకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని సూచించింది.

❖ దీనిద్వారా వేధింపుల నిరోధక చట్టం కింద రక్షణలు, రిజర్వేషన్లు కింద అర్హతలు కల్పించాలని పేర్కొంది.

**ఆవశ్యకత:**

❖ స్వాతంత్ర్యం ఏర్పడిన నాటినుండి ఏర్పాటైన వివిధ కమీషన్ల ద్వారా డిఎన్‌టి, ఎస్ఎన్‌టి, ఎన్‌టి వర్గాలు అత్యంత ఉపాంతవర్గాలుగా గుర్తించబడ్డాయి.

❖ చాలా కాలంగా వీరు జనాభా లెక్కల్లోకి రావడం లేదు.

❖ 2008 నాటి రెంకీ కమిషన్ ప్రకారం వీరి జనాభా 10–12 కోట్లు ఉంటుందని పేర్కొంది.

**డినోటిఫైడ్ ట్రైబ్స్ అనగా:**

❖ బ్రిటీష్ ప్రభుత్వం నాటి రూపొందించిన చట్టాలలో నేరస్థులుగా పేర్కొన్న తెగలను స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డినోటిఫైడ్ తెగలుగా పేర్కొంటున్నారు.

❖ సంచార తెగలు అనగా స్థిరనివాసం అంటూ లేకుండా ఎప్పటికీ వివిధ ప్రాంతాలను సంచరించేవారు.

❖ పాక్షిక సంచార తెగల వారు తమ వృత్తి మేరకు వివిధ ప్రాంతాలకు సంచరించినప్పటికీ తిరిగి తమ స్థిర నివాసాలకు చేరుకుంటారు.

**Key Words-** Special Commission for DNT, SNT, NT.

# జాతీయాంశాలు

## ఉర్జా గంగా గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు

ఈశాన్య ప్రాంతంలో రూ.6000 కోట్ల విలువైన గ్యాస్ పైప్‌లైన్ గ్రిడ్ ప్రాజెక్టు అమలుకు జాయింట్ వెంచర్ ఒప్పందంపై ఐదు ప్రభుత్వ రంగ చమురు సహజవాయువు కంపెనీలు సంతకాలు చేశాయి.

**ముఖ్యాంశాలు:**

❖ ఈ ఐదు కంపెనీలు – ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఐఒసిఎల్) ఓఎన్‌జిసి, జిఎఐఎల్ ఆయిల్ ఇండియా లిమిటెడ్, నూమాలిగఢ్ రిఫైనరీ లిమిటెడ్.

❖ సహజ వాయువు పైప్‌లైన్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం ఈ మొత్తం భాగస్వాములునుండి సమానమైన ఈక్విటీని ఈ జాయింట్ వెంచర్ కంపెనీ కలిగి ఉంటుంది.

❖ ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి గల కాలపరిమితి 4 సంవత్సరాలు

❖ ఈ ఒప్పంద సంతకంతో సహజవాయువు పైప్‌లైన్ గ్రిడ్ అభివృద్ధి నిర్మాణం నిర్వహణను జాయింట్ వెంచర్ కంపెనీ చూసుకుంటుంది.

**ఈశాన్య ప్రాంత గ్యాస్ పైప్‌లైన్ గ్రేడ్ ప్రాజెక్టు:**

❖ ఈ ప్రతిపాదిత గ్యాస్ పైప్‌లైన్ గ్రిడ్ అనేది గౌహతిని ఈశాన్య ప్రాంతంలోని పెద్ద పట్టణాలను కేంద్రాలను కలుపుతుంది.

❖ ఈ ప్రాజెక్టు ఉర్జాగంగా గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు కింద అమలవుతోంది.

- ఈ ప్రాంతంలోని అన్ని రాష్ట్రాల రాజధానులను అనుసంధానం చేయడమే కాక, ఈ పైప్‌లైన్ జీఐఎల్ ద్వారా స్థాపించిన బరౌని-గౌహతి గ్యాస్ పైప్‌లైన్ ద్వారా నేషనల్ గ్యాస్ గ్రిడ్‌కు అనుసంధానమవుతుంది.
- గౌహతినుండి ఈ పైప్‌లైన్ ఒక దిశలో నుమాలిగఢ్, దిమాపూర్, కోహిమా, ఇంఫాల్‌ను అనుసంధానిచడం, రెండో దశలో షిల్లాంగ్, సిల్చార్, ఐజ్వాల్, అగర్తలను, మూడో దశలో ఇటానగర్‌తో అనుసంధానమవుతుంది.

**ప్రధానమంత్రి ఉర్జా గంగా ప్రాజెక్టు:**

- తొలుత వారణాసి ఆ తరువాత బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశాలోని లక్షలాది మంది ప్రజలకు పైప్‌ద్వారా వంటగ్యాస్‌ను అందించే లక్ష్యంతో గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు ప్రారంభించారు.

**Key words:** Fine Public Sector Oil & Natural Gas Companies signed the gas pipeline grid project in Northeast - Urza Ganga gas pipeline project - in Telugu.

# నివేదికలు

## పబ్లిక్ అఫైర్స్ ఇండెక్స్ 2018 (ప్రజా వ్యవహారాల సూచీ)

పబ్లిక్ అఫైర్స్ సెంటర్ (పిఎసి) పబ్లిక్ అఫైర్స్ ఇండెక్స్ 2018ని విడుదల చేసింది.

**పబ్లిక్ అఫైర్స్ ఇండెక్స్ వివరాలు:**

- బెంగుళూరు కేంద్రంగా పబ్లిక్ అఫైర్స్ సెంటర్ (పిఎసి) 2016 నుండి ఈ సూచీని విడుదల చేస్తోంది.
- దీనిని 60 థీమ్‌లు, 30 అంశాలు, 100 సూచీలతో కేవలం ప్రభుత్వ సమాచారం ఆధారంగా ఈ సూచీని రూపొందిస్తారు.
- మానవ అభివృద్ధికి సహకారం, సామాజిక సంరక్షణ, ఆవశ్యకమైన మౌలిక సదుపాయాలు, మహిళలు-చిన్నారులు, నేరాలు, శాంతి భద్రతలు, న్యాయసహాయం, పారదర్శకత, జవాబుదారీతనం, పర్యావరణం, ద్రవ్య నిర్వహణ, ఆర్థిక స్వేచ్ఛ వంటి థీమ్‌లను ఇది పరిశీలిస్తుంది.
- 2018 సూచీలో ప్రత్యేకంగా భారతదేశంలో చిన్న పిల్లలపై సూచీని ప్రవేశపెట్టింది.

**పెద్ద రాష్ట్రాల ర్యాంకులు:**

- దేశంలో ఉత్తమ పరిపాలనా అందిస్తున్న రాష్ట్రంగా కేరళ అగ్రస్థానంలో నిలిచింది. కేరళ ఇలా నిలవడం ఇది వరుసగా మూడోసారి.
- కేరళ తరువాత తమిళనాడు, తెలంగాణ కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి.
- అధిక సామాజిక, ఆర్థిక అసమానతలు గల రాష్ట్రాలుగా మధ్యప్రదేశ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు పిఎఐ-2018లో అట్టడుగున నిలిచాయి.

**చిన్న రాష్ట్రాల ర్యాంకులు (2కోట్ల కన్నా తక్కువ జనాభా ఉన్నవి)**

- హిమాచల్ ప్రదేశ్ అగ్రస్థానంలో నిలువగా గోవా, మిజోరాం, సిక్కిం, త్రిపుర, రాష్ట్రాలు తరువాతి స్థానాలలో ఉన్నాయి.
- నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాలు చిన్న రాష్ట్రాల సూచీలో అట్టడుగున నిలిచాయి.

**భారతదేశ చిన్న పిల్లల సూచీ:**

- కేరళ, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి.

**Key Words-** Public Affiars Index-2018 - in Telugu.

# శాస్త్ర- సాంకేతికాంశాలు

## సైంటిఫిక్ రీసర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ అండ్ నెట్‌వర్క్ (శ్రీమాన్)

ప్రభుత్వ ప్రయోగశాలల్లోని శాస్త్రీయ ఉపకరణాలను అద్దెకు బదిలీచేయడం ద్వారా ఆదాయాన్ని పొందాలని ప్రభుత్వం నూతన విధానాల్ని ప్రతిపాదించింది. ఈ నూతన ప్రతిపాదనకు సైంటిఫిక్ రీసెర్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ అండ్ నెట్వర్క్ (శ్రీమాన్) గా పేరుపెట్టారు.

**పాలసీ ముఖ్యాంశాలు:**

- ఈ విధానం కింద ప్రభత్వం రూ.10 లక్షల ధరకు మించిన ప్రయోగశాల ఉపకరణాలను పరిశోధకులకు అద్దెకిస్తుంది.
- ఈ విధానం ప్రకారం సంస్థలు తమ ఉపకరణాలు ఎంత విరివిగా అందుబాటులో ఉంటాయో సంబంధిత వెబ్‌సైట్‌లో పేర్కొంటాయి.
- ఎవరైతే వీటిని వినియోగించాలనుకుంటారో వారు పరిశోధన ఉద్దేశ్యం కాలపరిధికి నిర్దేశిత రుసుమును చెల్లించాల్సి ఉంటుంది.

## రిమోట్ సెన్సింగ్ టూల్‌కిట్‌ను ఆవిష్కరించిన నాసా

- ఉపగ్రహ సమాచారం వాణిజ్యపర వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ ఏరోనాటిక్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఎఎస్ఎ) రిమోట్ సెన్సింగ్ టూల్‌కిట్‌ను ఆవిష్కరించింది.

**వివరాలు:**

- వినియోగదారులు తమ పరిశోధనలు వ్యాపార ప్రాజెక్టులు సంరక్షణా కోసం ప్రయత్నాలు సంబంధిత ఉపగ్రహ సమాచారాన్ని గుర్తించి విశ్లేషించి ఉపయోగించడానికి వినియోగదారులకు సులభంగా లభ్యమయ్యేలా ఆన్‌లైన్ టూల్‌కిట్‌గా దీనిని ఆవిష్కరించారు.
- వినియెగదారులు కోరిన మేరకు సంబంధిత వనరులను త్వరగా గుర్తించేలా టూల్‌కిట్ తోడ్పడుతుంది.

**నేపథ్యం:**

- భూ పరిశీలక ఉపగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతీఏటా పెటాబైట్ల సమాచారాన్ని నాసా సేకరిస్తోంది.
- లక్షలాది మంది శాస్త్రీయ విజ్ఞాన పరిశోధకులకు ఈ ఉపగ్రహాలనుండి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి యాక్సెస్ పొందడానికి బహిరంగ వనరుల ఉపకరణాలు ఏర్పడ్డాయి.
- ఈ నేపథ్యంలో దీనిని మరింత మందికి త్వరగా ఖచ్చితంగా చేరువచేసేలా నాసా రిమోట్ సెన్సింగ్ టూల్‌కిట్‌ను ఆవిష్కరించింది.

# పర్యావరణం

## సఫర్- సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌క్యాస్టింగ్

ఎర్త్ సైన్సెస్ (భూ విజ్ఞానశాస్త్ర) మంత్రిత్వశాఖ అధునాతన వాయు నాణ్యతా మరియు వాతావరణ సూచన వ్యవస్థ అయిన 'సఫర్' (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ ఫోర్‌క్యాస్టింగ్) ను ఢిల్లీలోని చాందిని చౌక్‌లో ఏర్పాటు చేసింది.

- ఈ తరహా వ్యవస్థల్లో ఇది మొట్టమొదటిదే కాక అత్యంత అధునాతనమైనది కూడ.

**సఫర్:**

- దీనిని పూణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేయగా ఇండియా మెటియోరాలజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎమ్‌డి) నిర్వహిస్తోంది.
- వాయు నాణ్యతపై ప్రాదేశిక సమాచారాన్ని భారతదేశ మెట్రోపోలిటన్ పట్టణాల్లో అందించేందుకు దీనిని ప్రవేశపెట్టారు.
- 1-3 రోజుల ముందుగానే వాతావరణ సూచనను అందిస్తుంది.
- ఇది భారతదేశపు తొలి ఎయిర్ క్వాలిటీ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్‌లో ఒక సమగ్రమైన భాగం.
- ఇది ఉష్ణోగ్రత, వర్షపాతం, తేమ పవనాల వేగం, పవనాల దిశ వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది.

## ప్యాంగోలిన్ స్మగ్లింగ్ రాకెట్‌ను అడ్డుకునేందుకు ఒడిశా పోలీసుల ప్రత్యేక డ్రైవ్

ప్రపంచంలోనే అత్యధిక అక్రమ వాణిజ్యానికి గురౌతున్న కేంద్రాల్లో ఒకటైన ఎండేంజర్డ్ ప్యాంగోలిన్ దొంగ రవాణాను అడ్డుకునేందుకు ఒడిశా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

**ఎమ్ఎల్ఎటి:**

- మ్యూచువల్ లీగల్ అసిస్టెన్స్ ట్రీటీ (ఎమ్ఎల్ఎటి) సహాయానికి అంతర్జాతీయ ప్యాంగోలిన్ అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ ప్రక్రియ ప్రారంభించబడింది.

**ప్యాంగోలిన్ అక్రమ రవాణా:**

- ప్యాంగోలిన్ క్షీరదంపై గల పొలుసులు ఇంద్రజాలానికి మరియు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.
- ఈ పొలుసులు సంప్రదాయ సైకోట్రాపిక్ పదార్థాలకు ప్రాథమిక భాగంగా పేర్కొంటారు.
- ప్యాంగోలిన్ల పొలుసులకు చైనా అతిపెద్ద చట్ట వ్యతిరేక హబ్‌గా ఉంటుంది. ఇక్కడ ఔషధ మరియు ఇంద్రజాల ప్రయోజనాలకు వీటికి భారీ డిమాండ్ ఉంది.

**ప్యాంగోలిన్:**

- భూమిపై పొలుసులుగల ఏకైక క్షీరదం.
- కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేజర్డ్ స్టీఫెన్ (సిఐటిఇఎస్) ప్రకారం క్షీరదాల తరగతిలో అత్యధికంగా అక్రమ రవాణాకు గురౌతున్న సకశేరుకం.
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న 8 రకాల ప్యాంగోలిన్లలో రెండింటిని భారతదేశంలో గుర్తించారు. అవి (1) చైనీస్ ప్యాంగోలిన్ (ఎక్కువగా ఈశాన్య ప్రాంతంలో ఉంటుంది) (2) ఇండియన్ ప్యాంగోలిన్

**సంరక్షణ స్థాయి**

- చైనీస్ ప్యాంగోలిన్‌ను ఐక్యరాజ్యసమితి అనుబంధ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్స్ (ఐయుసిఎన్) రెడ్ జాబితాల్లో క్రిటికల్లీ ఎడేంజర్డ్‌గా గుర్తించింది.
- ఇండియన్ ప్యాంగోలిన్ అనేది ఐయుసిఎన్ రెడ్‌జాబితాలో ఎండేజర్డ్ విభాగంలో చేర్చబడింది. దీనిని వన్యప్రాణి సంరక్షణ చట్టం (1972) కింద షెడ్యూల్ విభాగంలో సంరక్షిత జంతువుగా చేర్చారు.

**Key words:** Pangolia Smugling - in telugu

# సామాజికాంశాలు-సంస్కృతి

## నేషనల్ కల్చర్ ఫండ్

తాజా సమాచారం ప్రకారం గతమూడు సంవత్సరాలలో చారిత్రాత్మక స్మారకాల అభివృద్ధి పనులకోసం నేషనల్ కల్చర్ ఫండ్ (ఎన్‌సిఎఫ్) కింద కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 904. 80 లక్షలు సమకూరాయి.

**నేషనల్ కల్చర్ ఫండ్:**

- చారిటబుల్ ఎండోమెంట్ యాక్ట్ 1890 కింద 1996 నవంబర్‌లో ట్రస్ట్‌గా ఎన్‌సిఎఫ్‌ను ఏర్పాటు చేసింది.
- ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల నుండి అదనపు వనరులను సమకూర్చేందుకు దీనిని ఏర్పాటు చేశారు.
- సాంస్కృతిక మంత్రిత్వశాఖ నేతృత్వంలోని మండలిచేత ఎన్‌సిఎఫ్ నిర్వహించబడుతుంది.
- ఎన్‌సిఎఫ్ కింద చేపట్టే పనులన్నీ ఒక నిర్దేశిత సమయంగా పూర్తి చేయాలి.
- ఎన్‌సిఎఫ్ కు సమకూరే విరాళాలు/సహాయాలు అన్ని ఆదాయపన్ను చట్టం 1961 కింద 100 శాతం పన్ను మినహాయింపు కలిగి ఉంటాయి.

**Key Words -** Recent details about national culture fund - in Telugu.